# మహిళా ఉద్యోగులు క్రీడల్లోనూ రాణించాలి



మందమర్రిలో త్రోబాల్ పోటీలో తలపడుతున్న మహిళా ఉద్యోగులు

- సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్



మాట్లాడుతున్న పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్



బాస్కెట్ బాల్ పోటీలో తలపడుతున్న మహిళా ఉద్యోగులు

మందమర్రి, డిసెంబర్ 18: మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సింగరేణి మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్‌సుందర్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవంలోభాగంగా మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో సోమవారం మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. త్రోబాల్, బాల్ ఇన్ బాస్కెట్, బాంబే బ్లాస్ట్ క్రీడా పోటీల్లో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహద పడతాయన్నారు. మహిళా ఉద్యోగులు క్రీడల్లో సైతం నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. క్రీడా పోటీలలో ఓటమి చెందిన ఈ పోటీలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్‌లో విజయాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఈ నెల 23న సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించే సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైపీఎం ఎండీ ఆసీఫ్, సంక్షేమాధికారులు భార్గవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా వ్యాధి నిరోధక టీకా ( ఇమ్యూనేషన్ వ్యాక్సిన్) అధికారి అనిత



మాట్లాడుతున్న జిల్లా వ్యాధి నిరోధక టీకా ( ఇమ్యూనేషన్ వ్యాక్సిన్) అధికారి అనిత

చెన్నూర్ రూరల్, డిసెంబర్ 18: పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకా ( ఇమ్యూనేషన్ వ్యాక్సిన్) అధికారి అనిత అన్నారు. మండలంలోని ఆస్నాద్ సబ్ సెంటర్‌లో అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిమోనియా వ్యాధి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాధి నిరోదక టీకా ( ఇమ్యూనేషన్ వ్యాక్సిన్) అధికారి అనిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిమోనియా వ్యాధి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు సూచించారు. నిమోనియా వ్యాధిపై చాలా మంది పిల్లలు చనిపోతున్నారని తెలిపారు. చలికాలంలో పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు పలు సూచనలను అందించారు. ప్రతి రోజూ పౌష్టికాహారం అందించాలని తెలిపారు. గ్రామస్తులు కూడా పరిశుభ్రత పాటించాలని కోరారు. కాచీ వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ఇంటి పరిసరాల శుభ్రతతో పాటు మన చుట్టు పరిసర ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణ తేజ, హెచ్‌ఈవో జగదీశ్, సబ్ యూనిట్ అధికారి పట్టు సత్తయ్య, సిబ్బంది ఉమారాణి, ఏఎన్‌ఎం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ పరీక్షా కేంద్రం తరలించవద్దని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న డిగ్రీ విద్యార్థులు

జన్నారం, డిసెంబర్ 18 : డిగ్రీ పరీక్షా కేంద్రాన్ని జన్నారం మండల కేంద్రంలోనే నిర్వహించాలని కోరుతూ టీఎస్‌యూ, ఏబీవీపీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రోడ్డుపై రాస్తారోకో చేశారు. డిగ్రీ పరీక్షాకేంద్రాన్ని లక్షెట్టిపేటకు మార్చడంతో విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పరీక్షాకేంద్రాన్ని మండల కేంద్రంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూ అధ్యక్షుడు చంద్రశేఖర్, ఏబీవీపీ నాయకులు విద్యార్థులున్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

దస్తురాబాద్,డిసెంబర్ 18 : ఉట్నూర్ మండ ల కేంద్రంలో తన నివాసంలో ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మా బొజ్జు పటేల్ సోమవారం మండలం లోని పలు గ్రామాలకు చెందిన పలువురి లబ్ధిదా రులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ పథకాలు తప్ప కుండా అమలు చేస్తామని, ఇది వరకే 2 గ్యారెంటీ పథకా లను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాగా తన నివాసంలో ఎమ్మెల్యేను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. మండలంలో నెలకొన్న సమ స్యలను వివరించి, సమస్యలను పరిష్కరించాలని కోరా రు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ ఎండీ జాకీర్, జూనియర్ అసిస్టెంట్ సురజ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండా నరేశ్, నాయకులు పూల్యా నాయక్, వెంకటేశ్, రవి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్ బృందం పర్యటన



సర్వాయిపేట గ్రామంలో తరగతుల బోధనను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు

కోటపల్లి, డిసెంబర్ 18 : కోటపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను సోమవారం రాష్ట్రస్థాయి ఎఫ్ఎల్ఎన్ టీంలు సందర్శించాయి. కోటపల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, మోడల్ స్కూల్, సర్వాయిపేట ప్రాథమిక పాఠశాలలను రాష్ట్రస్థాయి టీం సభ్యులు సత్యనారాయణ, జనార్థన్, అర్చన సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ అమలుతీరుతో పాటు తరగతుల బోధనను పరిశీలించారు. టీఎల్ఎం తయారీ, వినియోగం, పీరియడ్ ప్లాన్ తయారీ వినియోగం, వర్క్‌బుక్ వినియోగంను పరిశీలించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్నతి కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టి వారి సామర్థ్యాలను పరిశీలించారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణమూర్తి, హెచ్ఎం లక్ష్మారెడ్డి, నరహరి అంజన్‌కుమార్, వారణాసి నాగేందర్, సీఆర్పీ సంపత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు కేజీబీవీ భవనం ప్రారంభం

పెంబి, డిసెంబర్ 18 : మండలంలోని మందపల్లి గ్రామంలో రూ. 3.5 కోట్లతో నిర్మించిన కస్తుర్బా గాంధీ విద్యాలయ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు ప్రారంభించనున్నారు. అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. నూతనంగా ఏర్పడిన పెంబి మండలం మందపల్లి గ్రామంలో కేజీటూపీజీ విద్యలో భాగంగా 2017 సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ్యాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ పాఠశాలలో 225 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. భవనం పూర్తై నెల రోజులైనా పాఠశా లను ప్రారంభించకపోవడంతో గత శుక్రవారం 'నమస్తే తెలంగాణ' పత్రికలో 'కేజీబీవీ ప్రారంభా నికి మోక్షం ఎప్పుడో' అనే కథనం ప్రచురితమైం ది. స్పందించిన అధికారులు ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.





మాట్లాడుతున్న తహసీల్దార్ విశ్వంబర్

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

- తహసీల్దార్ బత్తుల విశ్వంబర్

భీమారం, డిసెంబర్ 18 : అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ సూచించారు. భీమారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో బీఎల్వోలు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఫామ్ నం. 6,7, 8 పై అవగాహన కల్పించారు. ఫామ్. 6 తీసుకుని కొత్తగా ఓటరు నమోదు చేయాలని, ఫామ్ 7 చనిపోయిన గాని, రెండు పేర్లు ఉన్నగాని తొలిగించాలని, ఫామ్ 8 ప్రకారం సవరణలు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్. కృష్ణ, ఆర్ఐ స్రవంతి, సర్వేయర్ నాగరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న బీఎల్వోలు, సూపర్‌వైజర్లు

## బీఎల్వోలకు శిక్షణ, పరీక్షల నిర్వహణ



పరీక్ష రాస్తున్న బీఎల్వోలు

చెన్నూర్, డిసెంబర్ 18: ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదుపై బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలకు) చెన్నూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం శిక్షణ తరగతులను నిర్వహించారు. చెన్నూర్ మండలంలోని ఐదుగురు సూపర్ వైజర్లకు, 52మంది బూత్ లెవల్ అధికారులకు ఈ శిక్షణ తరగతుల్లో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రంజిత్ కొత్త ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో పలు సవరణపై పలు సూచనలు చేసి పూర్తి అవగాహన కల్పించారు. అనంతరం వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఐదుగురు బీఎల్వోలు ఉత్తీర్ణులు కాకపోవడంతో వారికి మరోసారి శిక్షణ తరగతులు నిర్వహించి పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరై పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన బీఎల్వోలు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు జాబితా సవరణ చేపట్టనున్నారని తెలిపారు.

## కుటుంబ తగాదాలతో వివాహిత ఆత్మహత్య



పుష్పాంజలి (ఫైల్)

జైపూర్, డిసెంబర్ 18 : జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శెట్‌పల్లి గ్రామంలో సోమవారం కుటుంబ తగాదాలతో పుష్పాంజలి (27)అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..శెట్‌పల్లి గ్రామానికి చెందిన లక్కాకుల మల్లయ్య, దుర్గమ్మ దంపతుల కూతురైన పుష్పాంజలికి నస్పూర్ మండలంలోని సింగపురం గ్రామానికి చెందిన అగ్గు సాగర్‌తో ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలుండగా నాలుగు నెలల క్రితం కుమారుడు పుట్టాడు. ఈ క్రమంలో ఆదివారం ఓ శుభ కార్యక్రమానికి వెళ్లాల్సి ఉండగా భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. భర్తతో జరిగిన గొడవతో పుష్పాంజలి పుట్టింటికి వెళ్లి పోయింది. పుట్టింటికి సైతం వచ్చి భర్త సాగర్ గొడవ చేయడంతో మనస్తాపానికి గురైన పుష్పాంజలి పుట్టింటిలో ఎవరూ గమనించని సమయంలో ఆత్మహత్యకు పాల్పడింది. కొంతకాలంగా ఇద్దరు కూతుళ్లు పుట్టారని అదనపు కట్నంకోసం భర్త వేధిస్తున్నట్లు పుష్పాంజలి తల్లిదండ్రులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.